# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




అంబేద్కర్ కు ఘన నివాళి 2

సంపుటి : 01 | సంచిక : 188 | వరంగల్ | బుధవారం, 15 ఏప్రిల్ 2026 | పేజీలు : 02

## అంబేద్కర్ ఆశయాలతో
# సమానత్వ సమాజ నిర్మాణం

- జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







**పాలకుర్తి వాణి, జనగామ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాల వేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరాం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు కూడా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించి, నివాళులు అర్పించారు.


# WANTED
# విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం డా. గద్దల యకసోమయ్య



కి "దళిత రత్న" అవార్డు వచ్చిన సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డా. యకసోమయ్య ని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు మరింత ప్రేరణనిస్తాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు వీరమనేని యాకాంతరావు, ఎడవెల్లి సోమ మల్లయ్య, ఎండి, సలీం, పెనుగొండ రమేష్, అంజి రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో..



దేవరుప్పలలో..



మల్లంపల్లి గ్రామంలో..




స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండలో ట్రైబల్ జర్నలిస్టులు...



# సిపిఎం నేత వేల్పుల కుమార్ మృతి

## ఎర్రజెండా కప్పి నివాళులర్పించిన సిపిఎం

పాలకుర్తి, పాలకుర్తి వాణి: దర్దపల్లి సిపిఎం సీనియర్ నాయకులు అనారోగ్యతో మృతిచెందగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భౌతికాయం మీద ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పాల్గొని మాట్లాడుతూ.. వేల్పుల కుమార్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 30 సంవత్సరాలుగా పార్టీ నిర్మాణానికి చాలా కృషి చేసేవారని ప్రజా సంఘాల్లో పార్టీ అప్పజెప్పిన బాధ్యత కూడా నిర్వర్తించేవారన్నారు. మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, మూస్కుఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, గ్రామాల నాయకులు ఏన్ రమేష్, బి కుమార్, ఎం ఎల్లయ్య, జి కృష్ణ, అశోక్, కొముర‌య్య, సోమ నరసయ్య, తోట రాజు, వేల్పుల సమ్మయ్య, నిమ్మల పెద్దపురం, వేల్పుల వేణు, జక్కం కిషన్, మా శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341